

# ఈ కథకు ముగింపు ఇంతేనా!!

జె.ఎన్.ఎస్. వరప్రసాద్

అమావాస్య చీకటి

హోరున వర్షం

ఆ నిశీధ, నిశ్శబ్ద చీకటి వాతావరణాన్ని కీచురాళ్ళ రొద భయంకరంగా మారుస్తోంది వర్షపు హోరు తగ్గినప్పుడల్లా

దూరంగా కొండలు పెద్ద పెద్ద రాక్షసుల్లా నిల్చుని ఆవులించినట్లు భీతి కొల్పుతున్నాయి

అలాంటి వాతావరణంలో నిర్మానుష్యమైన ఆ రోడ్డుమీద ఒక ఆకారం పరిగెత్తుకుంటూ వస్తోంది

సరిగ్గా అప్పుడే మలుపు తిరిగి ఆకారానికి సుదూరంలో వస్తూన్న వాహనం తాలూకు హెడ్ లైట్ల కాంతిలో స్పష్టంగా కన్పిస్తోంది

ఇంతటి భయానక వాతావరణం వంటరిగా ఓ ఆడది?

ఆమె రొప్పుతూ ఆగింది తడిచిన చీర కుచెళ్ళు కాళ్ళకు అడ్డు తగులుతూంటే ఒక చేత్తో పైకెత్తి పట్టుకుని, మళ్ళీ పరుగు తీయటం ప్రారంభించిందామె

అలుపుతో రొప్పుతూ పరిగెడుతూనే వెనక్కి తిరిగి చూసిందామె

వాహనం తాలూకు లైట్ల కాంతి ఆమెకు దగ్గరవుతూంది

అయిపోయింది ఇక వాళ్ళను తప్పించుకోవటం బ్రహ్మతరం కాదు వాళ్ళకు దొరికిపోతే, మళ్ళీ ఆ నరకకూపంలో ఇంక ఆలోచించలేకపోయిందామె

అప్రయత్నంగారోడ్డు ప్రక్క చెట్టు చాటుకు తప్పుకుందామె

పరిగెట్టి పరిగెట్టి అలసిపోయినా, చెట్టు కానుకుని క్రిందకు జారిపోయింది

కథ వ్రాయటం ఆపి కుర్చీలో వెనక్కి జారబడి ఆలోచన్లలోకి కూరుకుపోయాను కథ రన్నింగ్ బాగున్నట్టుగా అన్పిస్తోంది నాకు తప్పకుండా అచ్చవ్వాలి మరి అప్పుడు తెల్సిన వాళ్ళందరూ నన్ను రచయితగా గుర్తించి గౌరవిస్తూంటే ఓహ్! ఆ దృశ్యం వూహించటానికే ముచ్చటేస్తోంది.

ఇక సుబ్బారావుగాడు చూడూ బోరు బోరుమని ఏడుస్తాడు అప్పుడు చూడ్రా! నా కథ పత్రికలో అచ్చయిందని వాడిమీదకు విసుర్తాను గుండెలు బాదుకొని చచ్చేలా పుస్తకాన్ని

అంతేకాదు! కథ అచ్చయిన తర్వాత సంచికలో పాఠకుల అభిప్రాయాలు చూడాలి ఒకరేమిటి అందరూ ఈ కథ బాగుందనే వ్రాస్తారు

ఏవండీ! కొంచెం కూరగాయలు ఏమన్నా తెచ్చి పడేయడముందా ఇంట్లో?

శ్రీమతి పిలుపుతో ఆలోచన్ల దారం పుటుక్కున తెగి ఆకాశం నుండి నేలమీది కొచ్చాను

కాళ్ళీడ్చుకుంటూ కూరగాయలు తెచ్చి పడేసి సంచి శ్రీమతి చేతికిస్తూ ఓ వార్నింగిచ్చాను కథ వ్రాసేటప్పుడు డిస్టర్బ్ చేయుద్దని మళ్ళీ నా కాటేజ్ ఇండస్ట్రీమీద కూర్చున్నాను (నా వుద్దేశం రచనలు చేయటం కూడా ఒక కుటీర పరిశ్రమేనని )

మళ్ళీ 'మూడ్' కోసం కళ్ళు కాయలు కాచేలా చూడ్డం మొదలెట్టాను

* * * * * * *

దగ్గరైన లైట్ల తాలూకు కారు ఆమె దాక్కున్న చెట్టును దాటి ముందుకు వెళ్ళిపోయింది

అది వెళ్ళిపోయిన రెండు క్షణాలకి ఇంకో వాహనం తాలూకు లైట్ కాంతి చీకటిని చీల్చుకుంటూ ముందుకు వచ్చింది

ఆ తర్వాత 'డబ్ డబ్' మన్న శబ్దం దగ్గరైంది

చెట్టు దగ్గరకు వచ్చి ఆగిన మోటారు సైకిలు మీదనుండి ఓ యువకుడు దిగి చెట్టు దగ్గరకు నడిచాడు

చెట్టు మొదట్లో సొమ్మసిల్లి పడిపోయిన ఆమెను లేపటానికి ప్రయత్నించి విఫలుడై, ఆమెను రెండు చేతుల్లోకి ఎత్తుకుని, మోటార్ సైకిలు ముందు భాగంలో రెండు చేతులమధ్య కూర్చుండబెట్టుకుని వచ్చినదార్నే వెళ్ళిపోయాడు

ముందు వెళ్ళిన కారు అక్కడక్కడ ఆగుతూ వెనక్కి తిరిగి వచ్చి మోటారు సైకిల్ వెళ్ళిన దిశలో ముందుకు సాగిపోయింది

* * * * * * *

నెమ్మదిగా కళ్ళు తెరిచిం దామె

గదిని, గదిలోని సామాన్లనూ విస్మయంగా చూస్తున్న ఆమె మంచం అంచున కూర్చున్న పురుషోత్తాన్ని చూసి దిగ్గున లేచి కూర్చుంది

పడుకో అనూ! నీవు చాల అలసిపోయావ్! ఆమెను పడుకోబెట్టే ప్రయత్నం చేసా డతను

"నే నెక్కడున్నాను? నువ్విక్కడి కెలా వచ్చావ్?!' వాతావరణంలో చలికి, గుండెల్లో గుబులికి వణుకుతూ అడిగిందామె

'రేపు మాట్లాడుకుందాం తాపీగా, రెస్ట్ తీసుకో! అనునయంగా చెప్పా డతను

లేదు నా కిప్పుడే చెప్పాలి ' జరిగిన భయంకర సంఘటనల తాలూకు జ్ఞాపకాలు మదిలో మెదులుతూంటే ఖచ్చితంగా అడిగిందామె

అనూ! నా మాట విను నీ కిప్పుడొచ్చిన భయమేం లేదు యూ ఆర్ ఎట్ సేఫ్టీ!

'నా మాట కూడా విను పుత్తమ్! అసలు నీ విక్కడి కెలా వచ్చావ్? ఎందుకొచ్చావ్? కప్పిన దుప్పటిని లాగి పారేస్తూ మంచం దిగబోయిందామె

"సరే! చెప్తాన్లే కూర్చో ఆమె చేయి పట్టుకుని ఆపాడతను

గట్టిగా ఊపిరి పీల్చుకుని చెప్పసాగా డతను

నేనీ వూరు వచ్చి ఇప్పటికి మూడు నెలలు గడిచింది బ్రతకడానికో వుద్యోగం - వుండటానికో ఇల్లు సంపాదించాను కానీ రోజు కొక్కసారైనా నా 'దేవత'ను చూడందే వుండలేని నేను, నీకు తెలీకుండా, నీకు చెప్పకుండా ఇక్కడి కొచ్చేసాను

ప్రతి రోజూ సాయంత్రం వేళ మీ ఇంటి కెదురుగా వున్న పార్కులో కూర్చుని బైనాక్యులర్ సాయంతో నిన్ను చూస్తూ తృప్తిపడుతున్నాను

పరాయివాడి భార్యని అలా చూడ్డం తప్పని

తెలుసు అందుకు ఎవరిచ్చారు నీకు అధికారం అని నీవడగవచ్చు

కానీ రాధా! నిరంతరం నా హృదయం అనుభవిస్తున్న వేదనకు అర్థం మాటల్లో చెప్పలేను కానీ, నిన్నూ - నీ సుఖాన్ని అలా కళ్ళరా చూస్తూ జీవితాన్నిలా వెళ్ళబుచ్చితే చాలనుకున్నాను

అనుకున్నదొకటి -జరిగిన దొకటి

ఓ రోజు నిన్ను నీ భర్త కొట్టటం కిటికీలోంచి చూసాను వెన్వెంటనే నీ అత్తా మామలు కూడా నీమీద చేయి చేసుకోడం చూసి భరించలేకపోయాను

ఎవరిచ్చారు వాళ్ళకు నిన్ను కొట్టే అధికారం?

మల్లెపువ్వులాంటి నిన్ను కాళ్ళ రాచేస్తున్న ఆ దుర్మార్గుల్ని చితుగాతన్నాలన్పించింది

కానీ మధ్యలోకి వచ్చి అనవసరంగా నీ సంసారంలో చిచ్చు పెట్టినవాణ్ణి అవుతానేమోనని భయపడి కోపాన్ని దిగమింగుకున్నాను

షుమారు ఈ మూడు నెలల్లో నిన్ను ఏ ముప్పై సార్లన్నా వాళ్ళు కొట్టటం చూసాను ఎలా భరించావు అనూరాధా ఆ దెబ్బల్ని కించిత్తయినా వాళ్ళకి ఎదురు తిరుగుతావేమో, పరోక్షంగా నీకు సపోర్టు చేద్దామనుకున్నాను కానీ, నువ్వు నాకా అవకాశాన్ని కల్పించలేదు

ఎంత ముద్దుగా పెరిగినదానివి ఆఖరికి ఆ కసాయివాళ్ళ చేతుల్లో చిక్కుకున్నావు

చివరికి ఈ రోజు రాత్రిపూటని కూడా చూడకుండా నిన్ను బైటకుతోసి తలుపులు మూసుకోవటం వాళ్ళ క్రూరత్వానికి పరాకాష్ఠ క్రింద పడివున్న నిన్ను లేపుదామని దూరంగావున్న నేను నీ దగ్గరకు రాబోతూంటే, వర్షం ప్రారంభమవటం, నీవు లేచి పరిగెత్తడం ఒకేసారి జరిగిపోయింద

నీవు బయట కన్పడకపోయేసరికి, నీ భర్త అత్తా మామలు కారేసుకుని నీ వెనుకే బరుల్దేరారు కారు వెనుక నేనూ ఫాలో అయాను "

అతను చెప్తూంటే ఆమె కళ్ళలో నీరు చిప్పిల్లింది

అయితే నీకంతా తెలుసన్నమాట' వెల్లువలా త్రోసుకొస్తున్న దుఃఖాన్ని • ఆపుకోలేక అతని తొడమీద తలవాల్చి రోదించసాగిందామె

లే! అనూ! నీ వేడిస్తే నేను చూడలేను ఆమె మొఖం పైకెత్తి కన్నీటిని వేలి కొసతో తుడుస్తూ అన్నాడతను

వర్షించిన మేఘాలు తేలికైనట్టు, మనసులో బాధ పోయి తెరిపిన పడిందామె

ఇంతకీ నా కర్థంకాని దొకటే నీలో ఏ తప్పు చూసి వాళ్ళు అంతలా బాధించారు?"

'ఇంకేంవుంది అన్ని సంసారాల్లోనూ మామూలైపోయిన పాత కథే'

అంటే?"

కట్నం కోసం!'

అదేంటి? మీ నాన్నగారు 50 వేలు కట్నంగా ఇచ్చారుగా వాళ్ళకు ఇంకా కట్న మేమిటి?

మావారి హోదాకి అది చాలలేదట ఇచ్చిన కట్నం అతనికి నెల రోజుల్లో ఖర్చయిపోయిందట. అందుకని ఇంకా తీసుకురమ్మని పోరు పెట్టేవారు '

'అందుకని?"

'అది నాకు సంబంధించిన విషయం కాదు మా నాన్నని అడగండి అనేదాన్ని నిన్ను తంతే అవే వస్తాయి అని కొట్టేవారు '

"మీ నాన్నగారికి చెప్పలేకపోయావా ఆ విషయం?

"చెప్పాను కానీ ఆయన అంతకన్నా ఇంకా ఏం చేయగలరు పెద్ద సంబంధమని ఇంటిమీద కూడా అప్పు తెచ్చి ఏభైవేలూ వాళ్ళ చేతుల్లో పోసారు

చూసావా అనూ! కులం కులం అని మీవాళ్ళు గుండెలు బాదుకున్నారప్పుడు ప్రేమిక జంటను విడదీసారు అప్పులు చేసైనా కట్నంగా వేలకు వేలు ధారపోసి కులస్థుడికి కట్టబెట్టారు కానీ కన్న కూతురు సుఖాన్ని కళ్ళారా చూసుకోడానికి నోచుకోలేదా తల్లి తండ్రులు "

'మనిద్దరం ప్రేమించుకున్నాం పెళ్ళి చేసుకుందాం అనుకున్నాం జరగలేదు

ఏం అడ్డొచ్చింది మనిద్దరి మధ్య? కులం

నేనూ నువ్వు ఒక కులస్థులం కాదు అంతేనా?

అయినా నువ్వు నన్ను ప్రేమించిన పాపానికి ఇంట్లో తెగించి నన్ను పెళ్ళి చేసుకోవాలనుకున్నావ్! •

వూరుకున్నారా మీవాళ్ళు ఆత్మహత్య చేసుకుంటాం అని నిన్ను బెదిరించారు ఆ సెంటిమెంటుతో నిన్ను కట్టేసి వేలు గుమ్మరించి నీ మెడకో వురిత్రాడును కొన్నారు

అవునులె నువ్వేమైతే వాళ్ళకేం కావాలి వాళ్ళ గుండెలమీద కుంపటిని సంఘం పరిధిలో మర్యాదగా దించుకున్నారుకదా ఆవేశంతో ముఖమంతా కందగడ్డలా అయిపోయింది



పురుషోత్తానికి

'ఉత్తమ్! జరిగిందేదో జరిగిపోయింది మళ్ళీ పాత జ్ఞాపకాల్ని గుర్తు చేసి నీ మాటల శూలాల్తో నన్ను పొడవకు

**అవునులే నీ క్కూడా ఆ కులమే కావాలి ఎవరికీ తెలియకుండా లోపల్లోపల ఎన్ని కుమ్ములాడుకున్నా** ఎన్ని కష్టాలుపడ్డా పైకి మాత్రం సంఘంలో కులం - **అంతస్తు** - హోదా ఇవి పదిలంగా వుంటే చాలు **అంతేకదూ మీ రాశించేవి?**

ఛ నీవలా మాట్లాడితే నాకు బాధేస్తుంది నా మనసేంటో నీకు తెలీంది కాదు

**అయితే నీవు మళ్ళీ మీ అత్తవారి గుమ్మం తొక్కడానికి** వీల్లేదు' ఖచ్చితంగా తన **అభిప్రాయాన్ని** వెలిబుచ్చాడతను

**అలా అంటే** ఎలా వుత్తమ్! భారతస్త్రీకి భర్తే దైవం - **అత్తవారిల్లే** శరణ్యం ఎన్ని కష్టాలొచ్చినా ఓర్చుకోటానికి భగవంతుడు స్త్రీకి భోలెడంత ఓర్పు - సహనం ఇచ్చాడు **ఆమె** నిజాయితీగా అంది

**అతను** కోపంగా చూసాడామె వైపు

సరేలే లే, నీ కోకలి వేయటం లేదా! నా కాకలిగా వుంది బాబూ!' టాపిక్ మార్చాలన్న ప్రయత్నంలో నవ్వుతూ అందామె

ఇద్దరూ క్రింద కూర్చున్నారు మధ్యలో కేరియరు వుంది

కంచం ఒకటే కావటంచేత ఇద్దరికీ అందులోనే కలిపి ఒక ముద్ద **అతనిచేత తిన్పిస్తూ తర్వాత ఆమె తింటూంది**

ఏదో **తప్పు** జరుగుతున్నట్టు అన్పిస్తే వ్రాయటం **ఆపి** అప్పటివరకూ వ్రాసిన కథ చదివాను

పురుషోత్తాన్ని, అనూరాదనూ కలపడానికి ప్రయత్నిస్తున్నట్టుగా వుంది ఆఖర్లో కానీ అది తెలుగు సంస్కృతికి విరుద్ధమేమో? నిజానికి 'థీమ్' ముందుగా ఆలోచించుకోలేదు నా కలం ఎటుపోతే అటు సాగిపోనిచ్చాను కథను ముగింపు ఏం చేయాలో నాకూ బోధ పడటం లేదు చాలసేపు ఆలోచించాను గానీ బుర్రకేం తట్టలేదు

టైం అవుతూంటే కాగితాలు మడిచి ఒక ప్రక్క పెట్టి ఆఫీసుకు బయల్దేరాను

# "ఈ కథకు ముగింపు ఇంతేనా!!"

ఆఫీసులో కూర్చున్నానన్న మాటేగాని, నా ధ్యాసంతా కథమీదే వుంది ముగింపు నల్గురి అభిప్రాయం ఎలావుంటే అలా చేస్తే! ఆలోచన రావటం తరువాయి ఆఫీసులో నా కొలీగ్స్ ఒక్కొక్కరి దగ్గరికి వెళ్ళి టూకీగా కథ చెప్పి ఎలా 'కన్‌క్లూడ్' చేయమంటారని అడిగాను

అందరిదీ ఒకటే మాట అనూరాధను భర్త దగ్గరికి పంపించేయమని

సరే కాదంటే ఎలా? చదివే పాఠకులు వాళ్ళేగా అనుకుని సాయంత్రం హుషారుగా ఇంటి కొచ్చాను కథ ముగించటానికి కానీ ఆశ్చర్యం కథకి ముగింపు వ్రాసేసి వుంది ఇలా

ఇద్దరూ భోంచేసింతర్వాత పురుషోత్తం అనూరాధను గదిలో మంచం మీద పడుకోమని చెప్పి, ఆమెకు దుప్పటి కప్పిం తర్వాత వరండాలో కొచ్చి సోఫాలో కూర్చున్నాడు కూర్చున్నాడన్నమాటేగాని నిద్ర రావటం లేదతనికి

రాధనేం చేయాలి? మళ్ళీ ఆ నరరూప రాక్షసులకే అప్పగించాలా? లేక తిన్నగా ఆమె తల్లి దండ్రులకు అప్పజెప్పి వాళ్ళను నాల్గు చివాట్లు పెట్టి జాగ్రత్తగా చూడమని చెప్పాలా?

ఎటూ తేల్చుకోలేక పోతున్నాడతను

చివరికి ఆమెను తండ్రి దగ్గరికి తీసుకెళ్ళి దిగబెట్టటానికే నిశ్చయించు కున్నాడతను

ప్రొద్దుట లేవగానే 'అదే' చెప్పాడామెతో

ఆమేం మాట్లాడలేదు నేల మీద కాలిబొటన వ్రేలితో వ్రాయటం తప్ప

మళ్ళీ అడిగాడు తలవూపిందీ సారి

స్నానపానాదులైన తర్వాత మోటారు సైకిల్ మీద అనూరాధను తీసుకుని బయల్దేరాడు స్టేషన్ దగ్గరికి.

దారిలో

అనూ! నిన్ను మీ నాన్న దగ్గరికి తీసుకెళుతున్నానన్న మాటే గాని నా కేదో భయంగా వుంది

ఎందుకు?

'మళ్ళీ మీ నాన్న ఆ రాక్షసుల దగ్గరికి పంపిస్తాడేమో నని

అంతేగా మరో దారేదీ!

పోనీ వెనక్కు తిరిగి తట పటాయిస్తూ ఆమె కళ్ళల్లోకి చూసాడతను

ఏమిటన్నట్టు కనుబొమ తెగరేసిందామె

మనిద్దరం పెళ్ళి చేసుకుందాం"

ఆమె ముఖం ఎర్ర బడటం అతను గమనించక పోలేదు

నేనిప్పుడు గర్భవతిని

అంటే పెళ్ళికి నువ్వు సుముఖ మేనన్న మాట ఒకప్పుడు మనిద్దరి మధ్య కులం అడ్డన్నావ్? ఇప్పుడు గర్భం అంటున్నావా? ఫరవాలేదు నాక్కావల్సింది నువ్వు నీ కిష్టమైతే 'అది' వుంచుకుందువుగాని లేకపోతే అబార్షన్ చేయిస్తాను"

ఆమేం మాట్లాడలేదు కాని ఆమె ముఖంలో రంగులు మారటం స్పష్టంగా గమనించాడతను

కొద్దిసేపు మౌనంగానే వుండి పోయారిద్దరూ

మోటార్ సైకిల్ శబ్దం తప్ప ఇద్దరి మధ్య నిశ్శబ్దం

దారిలో 'కోవెల' దగ్గర ఆపాడతను

క్రిందికి దిగగానే ఆమె ఆతడి బుగ్గల మీద గట్టిగా ముద్దు పెట్టుకుంది

'అది' వాళ్ళు ప్రేమించుకునే రోజుల్లో ఇష్టానికి సంకేతం

గుళ్ళో గంటలు మ్రోగాయి జయం పలుకు తున్నట్టు

కథ చదవటం పూర్తి చేసి పైకి చూసాను

ఎదురుగా గుమ్మానికానుకుని శ్రీమతి నవ్వుతోంది

ఇదంతా ఏమిటని సౌజ్ఞతో అడిగాను

మీరు ఆఫీసు కెళ్ళిం తర్వాత మీ కథ చదివాను ముగింపు చేయకుండా 'అక్కడెందు' కాపారో అర్థంకాలేదు నాకు భయం కూడా వేసింది అనూరాధను తండ్రి దగ్గరికి గాని, భర్త దగ్గరికి గాని పంపిస్తారేమోనని పరిష్కారం ఎలావుంది? నా బుగ్గమీద చిటికేస్తూ అంది నా శ్రీమతి

అవును పరిష్కారం ఎలావుంది? నాలో క్వశ్చన్ మార్కు □




